స్థాపించబడునని యెషయా ప్రవచించెను. (యెషయా 2: 2-3) పెంతెకోస్తను పండుగ దినమున శిష్యులు యెరూషలేములో కూడు కొనిరి. (అపొస్తలుల కార్యములు 2:1). పెంతెకోస్తు యూదులపండుగ. అది ఎల్లప్పుడు వారంలో మొదటిదినమునే వచ్చును. (లేవి 23:15-16). పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందుదురు అని ప్రభువు తన శిష్యులకు చెప్పారు. (అపొస్తలుల కార్యములు 1:8). పెంతెకోస్తు నాడు పరిశుద్ధాత్మ వారి మీదకి వచ్చెను. అప్పుడు అపొస్లలులు ఆత్మవారికి వాక్ శక్తిననుగ్రహించిన కొలది అన్యభాషల తో మాటలాడసాగిరి. (అపొస్తలుల కార్యములు 2:4).

మన మీవాక్యములను జమచేసి చూచిన యెడల సంఘము యొక్క ఆరంభము దాని స్థాపనను గ్రహించుకోగలము. 1). సంఘము, రాజ్యము శక్తితో (బలముతో) రావలసియుండెను. 2). క్రీస్తు యొక్క అపొస్తలులు యెరూషలేములో ఆశక్తి పొందెదరు.(లూకా 24: 49). 3). పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చినప్పుడు వారు శక్తినొందెదరు. (అపొస్తలుల కార్యములు 1:8). 4). పరిశుద్ధాత్మ పెంతెకోస్తునాడు యెరూషలేములో వారిమీదికి వచ్చెను. (అపొస్తలుల కార్యములు 2: 1-4). 5). గనుక రాజ్యము / సంఘము పెంతెకోస్తునాడు స్థాపించబడెను.

శక్తివచ్చినప్పుడు రాజ్యము వచ్చెను. పరిశుద్ధాత్ముడు వచ్చినప్పుడు శక్తి వచ్చెను. పెంతెకోస్తునాడు పరిశుద్ధాత్మడు వచ్చెను. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో రికార్డు చేయబడిన రీతిగా సంఘము లేక రాజ్యము పెంతెకోస్తునాడు ఆరంభించబడెను. ఆదినమందు ఇంచుమించు మూడువేలమంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి (అపొస్తలుల కార్యములు 2:41) మరియు అట్లు రక్షణ పొందుచున్న వారిని అనుదినము ప్రభువు సంఘముతో చేర్చుచుండెను (అపొస్తలుల కార్యములు 2:47).

**పూర్తిగా స్థాపించబడియుండెను**

రాజ్యము ఇంకారాలేదు, అ

# సంక్షిప్త వార్తలు

గత నెలలో ఆన్‌లైన్‌లో ప్రకటించిన రీతిగా సత్యవాణి స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ 2020 మార్చి 2వ తేదీ సోమవారమున ప్రారంభించబడినది. పది సీట్లకే అది పరిమితి చేయబడగా 12 మంది దానిలో చేర్చబడిరి. ఒకరిద్దరు మినహా మిగతా వారందరు స్థానికులే. కొందరు మతశాఖల నుండి కూడవచ్చి ఈ అడ్వాన్సుడ్ బైబిలు స్టడీ చేయుచున్నారు. ప్రతిరోజు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.30 గం।లకు బోధన సమయము జరుగుచున్నది. మధ్యాహ్న భోజనం నిమిత్తము ఒక గంట విరామము ఇయ్యబడుచున్నది.

సోదరులు జాషువా గూటం, కె. ఎలీషా, రోనీగూటం, పి.ఐ.సబ్బతి మరియు రిక్కీగూటం గార్లు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్నారు. అందరు డైరక్టర్ రోనీగూటం గారి సారధ్యములో పనిచేయుచున్నారు. హాజరైన విద్యార్థులందరు మంచి ఆసక్తితో ఎన్నో గొప్ప సంగతులు నేర్చుకొనుచున్నామని చెప్పుచున్నారు. మూడు వారముల పాటు స్కూలు నిరాటంకముగా జరుగగా కరోనా వైరస్ వలన అన్ని సంస్థలు ప్రభుత్వ ఆదేశము చొప్పున నిరవధికముగా మూసివేయబడినది. ఈ కరోనా విపత్తు అనంతరము ప్రభుత్వ ఆదేశముల మేరకు బహుశా మే, జూన్ నెలలలో మరల తెరువబడును.

సత్యవాక్కు కవరుపైన లోపలి భాగములో కూడ మీరు కొంత మార్పు గమనించేయుంటారు. యిది కేంద్ర ప్రభుత్వము దగ్గర రిజిష్టరు చేయబడిన పత్రిక గనుక ఎక్కడా ఇంగ్లీషు కనబడకూడదనే రూలు ప్రకారము ఇంగ్లీషులో కవరుపై యున్న వన్నీ బ్లాకరంగుతో కప్పివేయబడియున్నవి. సాధారణముగా సత్యవాక్కు టైటిలు పేజీలు ఆరు నెలలముందే మల్టీకలర్‌లో ప్రింట్‌చేయబడి యుండును. గనుక కొంత ఆకర్షణీయంగా యుండకపోయినను అట్లు చేయుట తప్పలేదు. వచ్చే ఆగష్టు నెల వరకు కవరుపేజీ పై నల్లటి ఖాళీస్థలము కనబడును. లోపలి పేజీలలో కూడ సాధ్యమైనంతమట్టుకు ఇంగ్లీషు అక్షరములు కనబడవు.

